

రాంభోజిగూడెంలో ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలుకుతున్న స్థానికులు



కోలుకొండలో మంత్రి ఎర్రబెల్లికి ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు

# కాంగ్రెస్‌ను నమ్మొద్దు

- ఆ పార్టీ నేతల మాటలకు మోసపోవద్దు
- బీఆర్ఎస్ పాలనలోనే సమగ్ర అభివృద్ధి
- మళ్లీ అధికారంలోకి రాగానే అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు
- బీఆర్ఎస్ పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

దేవరుప్పుల, నవంబర్ 16 : కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే 60 ఏళ్ల వెనక్కి వెళ్తామని, పోరాడి సాధించుకున్న రాష్ర్టాన్ని అన్ని రంగాల్లో ముందంజలో నిలిపిన సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం దేవరుప్పుల మండలం రామచంద్రాపురం, పెద తండా, చిప్పరాళ్ల బండ తండా, నల్లకుంట తండా, రాంభోజీగూడెం, కోలుకొండ, అప్పిరెడ్డిపల్లి, చినమడూరు, బంజర గ్రామాల్లో ప్రజలను కలిశారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే నెమరుగొమ్ముల సుధాకర్‌రావుతో పాటు ఎర్రబెల్లి పాల్గొన్న ఈ ప్రచారంలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు కోలాటాలతో స్వాగతం పలుకగా, భారీ జన సమీకరణ మధ్య ఎర్రబెల్లి రోడ్‌షో నిర్వహించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధు పథకం అమలు కాదని, కరెంటు కోతలు తప్పవన్నారు. ధరణిని తీసేస్తే మళ్లీ దళారులు రాజ్యమేలుతరు తప్ప.భూములకు భద్రత ఉండదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆశీర్వదించి గెలిపిస్తే కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని, మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలవుతాయని ఎర్రబెల్లి వివరించారు. రైతుబీమా పథకం మాదిరిగా ప్రతి పౌరుడికి బీమా సౌకర్యం అందుతుందన్నారు. వంటగ్యాస్ సిలిండర్‌ను రూ. 400కే అందిస్తామన్నారు.

**పాలకుర్తిని అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి**

తాను తొలిసారి పాలకుర్తి నుంచి గెలిచినప్పుడు ఇక్కడి సమస్యలను చూసి చలించిపోయానని, అనంతరం కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపానని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మంత్రినైనా ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించానని, కరోనా కష్ట కాలంలో సాయం చేశానని గుర్తు చేశారు. నియోజకవర్గానికి 10 వేల ఇండ్లు మంజూరు చేయాలని ఇప్పటికే సీఎం కేసీఆర్‌ను కోరగా హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గిరిజన బంధును అమలు చేసేందుకు గతంలోనే కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. స్థానిక సమస్యలుంటే తనకు నేరుగా ఫోన్ చేయొచ్చని, వ్యక్తిగతంగా కలిసినా పరిష్కరిస్తానని ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. నియోజకవర్గం మొత్తంలో సాగునీరు, తాగునీరు సమస్యలను అధిగమించామని, గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేసుకున్నామన్నారు. ఇంటింటికీ ఒక్కో కేసీఆర్ ఒక్కో సంక్షేమ పథకాలు అందుతున్నాయని, ఈ ఎన్నికల్లో తనను మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి,బస్వ మల్లేశ్, చింత రవి, చామల విక్రంరెడ్డి, వీరారెడ్డి దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేశ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, కొల్లూరు సోమయ్య, కోతి ప్రవీణ్, కోతి పద్మ, పాము మోహన్,ఖాసీం, కరుణ, ప్రదీప్‌రెడ్డి, వంగ అర్జున్, మల్లికార్జున్, ఏఎంసీ డైరెక్టర్లు మైదం జోగేశ్వర్, బోనగిరి యాకస్వామి, ఇంద్రస్వామి, మాలోత్ మధు నాయక్, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు దారగాని మల్లేశ్, గుగులోతు రాంసింగ్, గనుపాక ఎల్లేష్, బానోత్ సంతోష్, జరుపుల బాలు, బాషంపల్లి యాకయ్య, జనగామ సంతోష్, గడ్డం ఎల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు బక్కమ్మ, కొక్యానాయక్, శ్రీనివాస్ నాయక్, బానోత్ రాజన్న, సింగిరెడ్డి సరిత, కూర్నాల రవి, పులిగిల్ల సుధాకర్, వంగ పద్మ, మాలోత్ కవిత, ఎంపీటీసీలు గుగులోత్ ఆశాజ్యోతి, గౌడగు సుజాత, పానుగంటి గిరి, బొట్టు ఇంద్రస్వామి, మండల యూత్ అధ్యక్షుడు నవీన్‌నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాచర్ల బాబు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ధరావత్ గణేశ్, యూత్ నాయకులు నర్సింహస్వామి, ఇల్లెందుల అనిల్, కారుపోతుల గిరి తదితరులు పాల్గొన్నారు

## ఆశీర్వదిస్తే ప్రజలకు సేవకుడిలా ఉంటా

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి**

చిల్పూరు, నవంబర్ 16 : ఈ ఎన్నికల్లో తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవకుడిలా ఉంటానని బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని చిల్పూరు, చిన్నపెండ్యాల గ్రామాల్లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చిల్పూరులో గజమాలతో, చిన్నపెండ్యాలో ప్రజలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తనను స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని, ప్రజలు ఆశీర్వదిస్తే నిజాయితీగా, అవినీతికి తావులేకుండా సేవలందిస్తానని వివరించారు. ఏడాదిలోగా చిల్పూరులోనే ప్రభుత్వ కార్యాలయాలు, గోవర్ధనగిరి నుంచి చిల్పూరు వరకు డబుల్ రోడ్డు, చిల్పూరు నుంచి కృష్ణాజిగూడెం మీదుగా డబుల్ రోడ్డు, చిల్పూరు నుంచి వెంకటాద్రిపేట మీదుగా డబుల్ రోడ్డు, చిల్పూరు ఆలయం అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం చిన్నపెండ్యాల గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు గట్టయ్య, మత్స్యసొసైటీ చీఫ్ ప్రమోటర్ నీల రాజు బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు భూక్యా రమేశ్ నాయక్, ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, నియోజకవర్గ కోఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి, కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి, చేనేత సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జెల దామోదర్, మార్కెట్ డైరెక్టర్లు బత్తుల రాజన్‌బాబు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, రంగు హరీశ్, కుంచాల సంపత్‌రాజ్, పోషయ్య, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య, గౌడ సంఘం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి జగన్నాథం, బీఆర్ఎస్ నాయకులు బొమ్మిశెట్టి బాలరాజు, పొన్నం శ్రీనివాస్, షకీల్,తాళ్లపెల్లి రాజ్‌కుమార్, సర్పంచ్‌లు ఎద్దునూరి రవీందర్, లోడెం రజితారవీందర్, ఎంపీటీసీ తాళ్లపల్లి ఉమాసమ్మయ్య, మారెపల్లి లలితాదేవి పాల్గొన్నారు.



చిన్నపెండ్యాలలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

## తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి

- కాంగ్రెస్‌ను ప్రజలు పాతాళ లోంకి తొక్కుతరు
- జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల

జనగామ, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : పచ్చపార్టీకి తొత్తుగా ప్రత్యేక రాష్ట్రం రాకుండా ప్రజలను వంచించిన తెలంగాణ ద్రోహి రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో పట్టపగలు దొరికిన దొంగని.. ఇలాంటి వ్యక్తి సీఎం కేసీఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదని జడ్పీచైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. గురువారం జనగామలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మున్సిపల్, మార్కెట్ చైర్మన్లు పోకల జమున, బాల్దె సిద్ధిలింగం, ఎంపీపీ మేకల కళింగరాజు, కొముురవెల్లి ఆలయ మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, పార్టీ నాయకులు డాక్టర్ సీహెచ్ రాజమౌళి, బైరగోని యాదగిరిగౌడ్, ఆకుల సతీశ్ కుమార్, సుంకరనేని రఘుతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. జనగామ సభలో జనంలేక చిర్రెత్తిన రేవంత్‌రెడ్డి పిచ్చిలేసిన కుక్కలా మొరిగి కారుకూతలు కూసాడన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని పాతాళానికి తొక్కబోతున్నారని స్పష్టం చేశారు. 'టీడీపీకి తొత్తుగా ఉండి తెలంగాణకు ద్రోహం చేశావు.. ఎన్నికలు రాగానే ప్రజలు గుర్తుకొస్తారా నీకు..? పీసీసీ అధ్యక్షుడివి కాగానే సీఎం అయిపోయినట్టు ఫీలై అడ్డగోలుగా మాట్లాడుతున్నావ్..' అని ఆయన మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగవు ప్రజలకు సేవ చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, కడియం శ్రీహరి లాంటి పెద్ద మనుషులపై నోటి కొచ్చినట్లు మాట్లాడుతావా? ఎంత అహంకారం నీకు అంటూ ధ్వజమెత్తారు. ఐన్నాళ్లు బ్లాక్ మెయిల్ రాజకీయాలతో కాంట్రాక్టర్లను బెదిరిస్తూ బతికావ్..ఇప్పుడు పార్టీ టికెట్లను కోట్లకు అమ్ముకొని నీతిమంతుడిలా మాట్లాడుతున్నావంటే దొంగే దొంగ దొంగ అన్నాట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల దగ్గర నీ ఆటలు సాగవన్నారు. 18 జరిగే చేర్యాల సభకు వచ్చే జనమే సమాధానం చెప్తారన్నారు. పల్లా, ముత్తిరెడ్డి మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, అంతా ఒకే కుటుంబమని, కేసీఆర్ అన్నీ ఆలోచించే పల్లాను అభ్యర్థిగా పంపారని చెప్పారు.

# పార్టీలు మార్చే ఊసరవెల్లి 'కొమ్మూరి'..

- స్వార్థం కోసం ఇప్పటికే పార్టీలు మారిండు
- దమ్ముంటే అభివృద్ధి పనుల్లో పోటీపడాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ) : వ్యక్తిగత స్వార్థం కోసం నాలుగు పార్టీలు మార్చిన ఊసరవెల్లి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చెప్పే కల్లబొల్లి కథలు నమ్మొద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థి ఊసర వెల్లిలా నాలుగు సార్లు పార్టీ మార్చిన వ్యక్తి, తెలంగాణ పోరాటం చేసినప్పుడు అతడికి ఓట్లేస్తే వైఎస్సార్సీపీకి అమ్ముడుపోయి..డీల్ కుదరక మళ్లీ ఆ పార్టీ నుంచి బీఆర్ఎస్‌కు అక్కడి నుంచి బీజేపీకి.. అక్కడ నుంచి నేడు కాంగ్రెస్..ఇలా ఒక్కో ఎన్నికప్పుడు ఒక్కో పార్టీ మారుతడు..అట్లాంటి వ్యక్తా నాపై, సీఎం కేసీఆర్‌పై విమర్శలు చేయడమా అని పల్లా మండిపడ్డారు. గురువారం జనగామ పట్టణంలోని 1, 6, 10, 18 వార్డుల్లో కౌన్సిలర్లు నీల శ్రీజ రాంమనోహర్, గాడిపెలి ప్రేమలతారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆయన ప్రచారానికి జనం నుంచి అపూర్వ స్పందన లభించింది. క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రభుత్వం చేపట్టిన ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా జై కేసీఆర్, జై పల్లా..జై జై బీఆర్ఎస్ నినాదాలతో హోరెత్తించారు. మ్యానిఫెస్టోలో పొందుపర్చినా అంశాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని.. కేసీఆర్ సార్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 131 గ్రామాలు, 42 వార్డులకు గాను 130 గ్రామాలు, వార్డుల్లో ప్రచారం పూర్తయిందన్నారు. వాడవాడలా ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా పలకరించి ఆశీర్వదిస్తూ స్పందిస్తున్న తీరు చూస్తుంటే బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం అవుతున్నదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడి అసభ్యంగా తూలనాడారు. చిన్న మైదానంలో పెట్టిన మీటింగ్‌కు సగం మంది కూడా రాలేదని.. వచ్చినవాళ్లంతా రేవంత్‌రెడ్డి మాట్లాడుతుంటే ప్రజల మధ్యలోనే వెళ్లి పోతున్నారనే అక్కసుతో కేసీఆర్‌పైన, నాపైన తిట్ల పూరాణం అందుకున్నారని మండిపడ్డారు. ప్రజల ఆశీర్వాదంతో ఎన్నికైన తర్వాత జనగామ, చేర్యాలలో ఉంటా.. అవసరమైనప్పుడు ప్రగతిభవన్ వెళ్లి కేసీఆర్‌ను ఒప్పించి పైసలు తెచ్చి అభివృద్ధి పనులు చేయిస్తా.. అన్నారు. నేను పక్కా జనగామ లోకల్ వాడ్ని.. కాదనే హక్కు ఎవరికీ లేదన్నారు. కల్వకుర్తికి చెందిన రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో, కామారెడ్డిలో పోటీ చేయచ్చు.. రాజగోపాల్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన భార్య వేర్వేరు జిల్లాల్లో, ప్రాంతాల్లో పోటీ చేయచ్చు కానీ, ఈ ప్రాంతానికి చెందిన నాపై సిగ్గు, ఎగ్గులేకుండా కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారని పల్లా మండిపడ్డారు. ఈప్రాంతానికి ఏదో చేసినట్టు కొమ్మూరి మాట్లాడటం హాస్యాస్పదమని, కేసీఆర్ పోరాట ఫలితంగానే తపాస్‌పల్లి రిజర్వాయర్ వచ్చిందన్నారు. మా కుటుంబ సభ్యులు అంతా నాతోనే ఉన్నారు.. నాతో పనిచేస్తున్నారని.. నన్ను ఎవరూ ఏనాడు పల్లెత్తు మాట అనలేదని స్పష్టం చేశారు. ప్రతాప్‌రెడ్డి తండ్రి చనిపోకముందే నా కొడుకు దుర్మార్గుడు ఓటేయకండి అని చెప్పాడని, అంతేకాకుండా తల్లికి తిండి పెట్టలేనోడికి ఎట్లా ఓటేస్తారని కన్నతల్లే చెప్పిందని గుర్తుచేశారు. తల్లిదండ్రులను సరిగా చూడలేని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇక నియోజకవర్గ ప్రజలను ఏ విధంగా చూస్తారో గమనించాలని అన్నారు. నా వైపు నుంచి కుటుంబంలో కానీ, మిత్రుల వద్ద నుంచి కూడా ఒక్క చిన్న ఫిర్యాదులేదు.. కొమ్మూరి లాగా దందాలు చేసి, భూములు కబ్జాలు చేసే చరిత్ర నాకు లేదని స్పష్టం చేశారు. అబద్దపు ప్రచారం చేస్తే ప్రజలు తిప్పికొడుతారని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొందపెడుతారని అన్నారు. జనగామ సభతో వారికి ఓటమి తప్పదని గ్రహించారన్నారు. జనగామ ప్రజలు కేసీఆర్‌పై విశ్వాసం ప్రకటిస్తారని..కారు గుర్తుపై ఓటేసి నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తారనే నమ్మకం ఉందన్నారు. నేను ఇష్టపడి రాజకీయాల్లోకి వచ్చినవాణ్ని..ఇక్కడ అభివృద్ధి కోసం రూ.70 కోట్లు కావాలంటే ఇప్పటికే సీఎం రూ.72 కోట్లు ఇచ్చిండు..నా నిధులు రూ.4 కోట్లు రోడ్ల కోసం కేటాయించిన అని చెప్పారు. కొమ్మూరి నీకు నిజాయితీ ఉంటే.. పింఛన్లు, ఇళ్లు, రోడ్లు ఇలా అభివృద్ధి చేసే పనుల్లో పోటీ పడాలే..సేవ చేయాలే కానీ ఉత్త మాటలు మాట్లాడొద్దని హితవు పలికారు. మనం పథకాలు ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేస్తుంటే ఈ పథకాలను కాపీ కొట్టి కాంగ్రెస్ వాళ్లు.. పథకాలను కేసీఆర్ అగ్రాస్ పెడుతున్నడు అంటున్నరని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. గృహలక్ష్మి ఇండ్లు ముఖ్యమంత్రి 3 వేలు ఇచ్చాడు..సీఎంను ఇంకొన్ని కావాలని అడిగితే 6 వేలు ఇచ్చిండు.. దళిత బంధు కూడా అందరికీ వస్తయి. కాస్తా ఆలస్యమైనా దళితులందరికీ ఇళ్లు ముందు కట్టించే బాధ్యత నాదే.. ఎస్సీలకు దళిత బంధు, గృహలక్ష్మి అందరికీ అందేలా చేస్తా, 18 ఏళ్లు నిండిన వారందరికీ సౌభాగ్యలక్ష్మి పథకంలో రూ.3 వేలు పింఛన్ వస్తాయ్, వచ్చే నెల నుంచి రూ.400కే గ్యాస్ బండ వస్తదం. ఇలా పింఛన్, గ్యాస్ , సన్నబియ్యం అన్నీ సీఎం కేసీఆర్ సారే ఇస్తున్నారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలు, ఇతర పురుగులు, విత్తనాల ధరలు, కోత మిషన్ తదితర ఖర్చులన్నీ పెరిగినయ్..దీంతో రైతు బంధు కింద ఇచ్చే రూ.10 వేలు సరిపోవడం లేదని, వాటిని రూ.16వేలు ఇవ్వనున్నారని, రైతు బీమా పథకం మాదిరిగానే కేసీఆర్ బీమా పథకానికి రూ.5 లక్షలు ఇస్తారని పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పారు.



ఎన్నికల ప్రచారం చేస్తున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి